# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 04 జనవరి, 2022**

**అక్రమ అరెస్టులకు సిపిఐ(ఎం) ఖండన**

తామర పురుగు వలన నష్టపోయిన మిర్చి పంటకు ఎకరానికి రూ. 1.30 లక్షలు పరిహారం ఇవ్వాలని, ఆందోళన చేస్తున్న సందర్భంగా రైతులు, రైతు సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) ఖండిస్తున్నది. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.జమలయ్య, రైతు సంఘం అధ్యక్షులు వై.కేశవరావుతో సహా పి.వి.ఆంజనేయులు, కోట కళ్యాణ్, సిహెచ్. వీరారెడ్డి, జనపాటి వెంకటేశ్వరరావు మరో 10 మంది ఉన్నారు. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

వెంటనే ఈక్రాప్ బుకింగ్ చేసి కౌలురైతులను గుర్తించాలని, వెంటనే ఎన్యూమరేషన్ చేయించాలని కోరుతూ ఈ రోజు కృష్ణా జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు జంక్షన్‌లో రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో 400 మంది రైతులతో రాస్తారోకో జరిగింది. శాంతియుతంగా రాస్తారోకో చేస్తున్న రైతులను, నాయకులను అరెస్టు చేసి ఎ.కొండూరు పోలీసు స్టేషన్‌కు తరలించి 13 మందిపై కేసు బుక్ చేశారు. ఆందోళన సందర్భంగా పోలీసులు మైకు కట్ చేసి దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాసరావు ఖండించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన మిర్చి రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించి వారికి పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి